కల్యాణం.. కమనీయం


సాముహిక కుంకుమార్చన చేస్తున్న దంపతులు

జిల్లా కేంద్రంలోని శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ 55వ వార్షికోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సామూహిక కుంకుమ పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసా దాలు పంపిణీ చేశారు. కల్యాణోత్సవంలోమాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతారావు, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి హరికృష్ణ, రఘువర్ధన్‌రెడ్డి, మహేందర్ పాల్గొన్నారు. మంగళవారం లక్ష పుష్పార్చన, రథోత్సవం నిర్వహించనున్నారు.

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట):

శోభాయమానం.. రథోత్సవం


రథోత్సవంలో పాల్గొన్న నాయకులు, భక్తులు

స్థానిక పాములపర్తి సీతారామాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం ఘనంగా రథోత్సం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక సభ్యుడు హన్మంతరావు, పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు పురవీధులలో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు కనకయ్య, ఆలయ నిర్వాహకులు శ్యాంసుందర్, నరేందర్‌రెడ్డి, వెంకటేశం, లక్ష్మణ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

మర్కూక్(గజ్వేల్):

క్లుప్తంగా

ఆత్మరక్షణకు కరాటే అవసరం


పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

దుబ్బాకటౌన్: విద్యార్థుల ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరమని కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ అన్నారు. దుబ్బాకలో యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పరీక్షల్లో దుబ్బాక మండలం నుంచి సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొనగా 19 మంది విజేతలుగా గెలిచారన్నారు. సర్టిఫికెట్‌లు, బెల్టులు సొంతం చేసుకున్నారని చెప్పారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరులో సోమవారం అల్లీపూర్ సొసైటీ ఆధ్వర్యంలో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ సదానందం గౌడ్ మాట్లాడుతూ రైతులు పండించిన పొద్దు తిరుగుడు గింజలను కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. దళారులకు విక్రయించి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్‌లు, బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న లింగమూర్తి

హుస్నాబాద్: రేణుకాఎల్లమ్మ దేవాలయ ఆవరణలో నూతనంగా నిర్మించే పోచమ్మ అమ్మ వారి దేవాలయ నిర్మాణానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి సోమవారం శంకుస్థాపన చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తన సొంత నిధులు వెచ్చించి ఆలయాన్ని నిర్మిస్తున్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, ఆలయ ఈఓ కిషన్‌రావు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ, వల్లపు రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన


మాట్లాడుతున్న ఎస్‌ఐ అభిలాష్

కోహెడరూరల్(హుస్నాబాద్): ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, మానవ అక్రమ రవాణా నిర్మూలన గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్‌ఐ అభిలాష్ సూచించారు. మండలంలోని శనిగరం గ్రామంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పలు విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే ఒక లక్ష్యం ఏర్పుకొని కష్టపడి చదవాలన్నారు. మహిళలు, యువతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా షీటీం నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సరళ, పోలీసులు పాల్గొన్నారు.

కొమురవెల్లి పుణ్యక్షేత్రంగా నామకరణం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లిలో నిర్మాణం చేపడుతున్న రైల్వే స్టేషన్‌కు రైల్వే శాఖ కొమురవెల్లి పుణ్యక్షేత్రంగా నామకరణం చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. మల్లన్న భక్తుల కోరిక మేరకు గతేడాది పనులు ప్రారంభించారు. పనులు తుది దశకు చేరాయి. అయితే మల్లన్న పేరుతో స్టేషన్ ఏర్పాటు చేయాలని కొందరు భక్తులు కోరుతున్నారు.

సాగునీరు లేక.. వరి పంటే మేత

పంట చేతికి అందే సమయంలో సాగు నీరు అందకపోవడంతో వరి, మొక్కజొన్న లాంటి పంటలు ఎండిపోతున్నాయి. భూగర్భజలాలు కూడా అడుగంటడంతో ఎంతో శ్రమకోర్చి చేసిన సాగు పశువులకు మేతగా మారుతోంది. దీంతో అన్నదాతలకు అప్పులు, కన్నీళ్లే మిగులుతున్నాయి.

పడిపోతున్న భూగర్భజలాలు

- గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులు కలేనా?
- ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతన్నలు

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలం పరిధిలోని మైసమ్మవాగుతండాకు చెందిన సందబోయిన రాజు మూడెకరాల్లో వరి సాగు చేశాడు. సుమారుగా రూ.90వేల నుంచి రూ.లక్షల వరకు పెట్టుబడి పెట్టాడు. ఎండలు ముదరడంతో బావిలో నీరు తగ్గి వరి పంటకు నీరందని పరిస్థితి ఏర్పడింది. దీంతో తన మూడెకరాలలోని వరి సాగు ఎండిపోయింది. ఇక చేసేది లేక అందులోనే పశువులను మేపుతున్నాడు. సాగుకోసం అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టాని, కాని తన పొలం ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. అలాగే మండలంలోని కేశవాపూర్ గ్రామానికి చెందిన గొనే తిరుపతికి చెందిన వరి పంట కూడా పూర్తిగా ఎండిపోవడంతో గొర్రెలను మేపుతున్నాడు.


మైసమ్మవాగుతండాలోని చేనులో పశువులను మేపుతున్న రైతు

అన్నదాతల ఆందోళన

ప్రస్తుతం అక్కన్నపేట మండలంలోని రామవరం, మైసమ్మవాగుతండా, కేశవాపూర్‌తో పాటు పలు గ్రామాల్లో భూగర్భజలాలు అడుగంటాయి. దీంతో వరి, మొక్కజొన్న పంటలు ఎండు ముఖం పట్టాయి. ప్రతి యేటా వేసవి ప్రారంభంలోనే భూగర్భజలాలు వేగంగా అడుగంటిపోతున్నాయని రైతులు వాపోతున్నారు.


కేశవాపూర్‌లో మేతమేస్తున్న గొర్రెలు

ప్రాజెక్టులను పూర్తిచేయాలి

తమ పంటలు ఎండిపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నామని రైతులు వాపోతున్నారు. ఈ ప్రాంత రైతుల చిరకాల కోరికగా ఉన్న గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని వేడుకుంటున్నారు. ఇకనైనా గౌరవెల్లి ప్రాజెక్టు కింద ఉన్న కాలువల ద్వారా సాగునీరు సరఫరా చేయాలని కోరుతున్నారు.


సాగునీటి కోసం ఆందోళన చేస్తున్న రైతులు

అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి

జగదేవ్‌పూర్(గజ్వేల్): గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. మండల పరిధిలోని తీగుల్, అలిరాజ్‌పేట, లింగారెడ్డిపల్లిలో సోమవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంతర్గత రోడ్లను సీసీ రోడ్లుగా మార్చడం, డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నామన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో గ్రామాల్లోని ఎస్సీ కాలనీలను స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రవీందర్‌రెడ్డి, మల్లేశం, కరుణాకర్, మహేందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మంజుల, జనార్దన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తీగుల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఐలయ్య సోమవారం నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.


పనులను ప్రారంభిస్తున్న నర్సారెడ్డి

గ్రామాల అభివృద్ధికి నిధులు

సిద్దిపేటరూరల్: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ అన్నారు. మండల పరిధిలోని బుస్సాపూర్‌లో రూ.20లక్షల నిధులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. బుచ్చిరెడ్డి, మంద పాండు, సదాశివారెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **మత్తు బారినపడొద్దు: ఎస్‌ఐ**

వర్గల్(గజ్వేల్): నిషేధిత మత్తు పదార్థాల బారినపడి యువత నిర్వీర్యం కావొద్దని గౌరారం ఎస్‌ఐ కరుణాకర్‌రెడ్డి కోరారు. సోమవారం సాయంత్రం వేలూరు, నాచగిరి వద్ద దుకాణాలలో డాగ్‌స్క్వాడ్‌తో నిషేధిత మత్తుపదార్థాల కోసం గాలించారు. గంజాయి, డ్రగ్స్ తదితర మత్తుపదార్థాలు వాడుతున్నట్లు తెలిస్తే సమాచారమివ్వాలని సూచించారు.

◆ **సీసీ రోడ్డు పనులు ప్రారంభం**

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లిలో రూ.40లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైన్ నిర్మాణ పనులను సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము రవి ప్రారంభించారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, యాదగిరి, మహేశ్, రమేశ్, బాలరాజు, వినీత్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

◆ **చదువుతోనే మంచి భవిష్యత్**

కొండపాక(గజ్వేల్): చదువుతోనే మంచి భవిష్యత్ ఉంటుందని కుకునూరుపల్లి ఎస్‌ఐ శ్రీనివాస్ అన్నారు. స్థానిక మోడల్ స్కూల్లో మహిళల రక్షణ, సైబర్ నేరాల నియంత్రణ, వివిధ చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఎవరైనా అవహేళనగా మాట్లాడినా, వేధించినా వెంటనే 100కు డయల్ చేయాలన్నారు. ప్రిన్సిపాల్ యజ్ఞశ్రీ, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.

◆ **సెనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం**

జగదేవ్‌పూర్(గజ్వేల్): ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం గోడౌన్‌లో యాసంగి సెనగల కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగిలో 235 ఎకరాల్లో శనగలను సాగు చేశారన్నారు. కొనుగోలు కేంద్రం ద్వారా క్వింటాలుకు రూ.5,650 మద్దతుధర చెల్లిస్తారని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఇంద్రసేనారెడ్డి, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

◆ **దారి వెడల్పు చేయాలని వినతి**

హుస్నాబాద్: స్థానిక రైతు వేదికకు వెళ్లేదారిని వెడల్పు చేయించాలని కోరుతూ బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లికార్జున్‌రెడ్డి సోమవారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేదికకు వెళ్లే దారిలో ప్రహరీ నిర్మిస్తున్నారని దీంతో దారి ఇరుకుగా మారిందన్నారు. అధికారులు చొరవ తీసుకొని రైతు వేదికకు వెళ్లడానికి 30 ఫీట్ల రహదారి ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

◆ **మభ్యపెడుతున్న కాంగ్రెస్**

గజ్వేల్‌రూరల్: కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో మభ్యపెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ హామీని అమలుచేయడం లేదని హైకోర్టు న్యాయవాది, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి విమర్శించారు. గజ్వేల్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీసీ హక్కుల సాధన కోసం ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

◆ **అధికారుల నిర్లక్ష్యం వల్లే తప్పిదాలు**

కొమురవెల్లి(సిద్దిపేట): మల్లికార్జున స్వామి ఆలయంలో ఈఓ రామంజనేయులు, అధికారుల నిర్లక్ష్యం వల్లే తప్పిదాలు జరుగుతున్నాయని కొమురవెల్లి యూత్ సభ్యులు మహేశ్ ఆరోపించారు. సోమవారం యూత్ సభ్యులతో కలసి ఈఓ రామాంజనేయులకు వినతిపత్రం అందించారు. బాధ్యత తెలియని వారు, స్థానికేతరులను వాలంటీర్‌లుగా నియమించడంతో ఆలయ ప్రతిష్ఠ దెబ్బతింటుందని మండిపడ్డారు. చేతివాటం ప్రదర్శించే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, వీవీఐపీ పాసుల నియంత్రణ ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో కరుణాకర్, వంశీ, ప్రవీణ్, వెంకటేశ్, నిఖిల్ పాల్గొన్నారు.

ప్రాజెక్టుల ప్రదర్శన

సిద్దిపేట ఎడ్యుకేషన్: రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలలో స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు పలు ప్రాజెక్టులను ప్రదర్శించారని ప్రిన్సిపాల్ డాక్టర్ జీవన్‌కుమార్ తెలిపారు. నగరంలో సోమవారం నిర్వహించిన ఈ పోటీలలో పాల్గొన్న వారికి కళాశాల విద్య కమిషనరేట్ సంయుక్త సంచాలకుడు డాక్టర్ రాజేంద్ర సింగ్ ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు.

కూలీలకు పని కల్పించండి

హుస్నాబాద్‌రూరల్: గ్రామాల్లోని కూలీలకు పని కల్పించాలని ఏపీఓ పద్మ ఫీల్డు అసిస్టెంట్లకు సూచించారు. సోమవారం గాంధీనగర్‌లో మట్టి రోడ్డు పనులను పరిశీలించి కూలీల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొలాలకు వెళ్లే రోడ్లులకు మరమ్మతులు చేపట్టాలన్నారు. రైతుల భూములు చదను చేయడం, పంట కాలువల్లో పూడికతీత పనులను ఉపాధి హామీ పథకంలో చేయించుకోవాలని చెప్పారు. ఆమె వెంట టీఏ పరశురాములు, కార్యదర్శి హారిక, ఫీల్డు అసిస్టెంట్ దేవేందర్‌లు ఉన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

కొండపాక(గజ్వేల్): ఓ బాలికను బైక్‌తో ఢీకొట్టిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కుకునూరుపల్లి ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని లకుడారం గ్రామానికి చెందిన బాలిక కూరెళ్ల రుష్విక ఆదివారం రాత్రి స్నేహితురాలి ఇంటికి వెళ్లి తిరిగి వస్తోంది. ఈ క్రమంలో రాచకొండ మధు బైక్‌తో ఢీకొట్టాడు. బాలిక తండ్రి కరుణాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కొత్త టెండర్ ప్రక్రియ వద్దంటూ వినతి

హుస్నాబాద్: పాత మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ కొత్త టెండర్ ప్రక్రియను విరమించుకోవాలని దుకాణాల కిరాయిదారులు సోమవారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌కు విజ్ఞప్తి చేశారు. వారికి బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్‌బాబు మద్దతు తెలిపారు. వారితో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ బాబు మాట్లాడుతూ దుకాణాలు ఖాళీ చేయాలని, కొత్త టెండర్ వేస్తామని మున్సిపల్ కమిషనర్ నోటీసులు జారీ చేశారన్నారు. 30 యేళ్లుగా మున్సిపల్ కాంప్లెక్స్‌లో దుకాణాలు నిర్వహిస్తూ జీవనం సాగించేవారంతా రోడ్డున పడే పరిస్థితి నెలకొందని వాపోయారు. అద్దె రుసుం నామమాత్రంగా పెంచితే విధిగా అద్దె విధిగా చెల్లిస్తారని చెప్పారు. వెంటనే నూతన టెండర్ ప్రక్రియను విరమించుకోవాలని శంకర్ బాబు డిమాండ్ చేశారు.


వినతిపత్రం అందజేస్తున్న దుకాణదారులు

పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి

ఏఈ కనకరాజు

దుబ్బాకటౌన్: తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి నిరంతర కృషిచేస్తానని విద్యుత్‌శాఖ ఏఈ కనకరాజు చెప్పారు. మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం పదోతరగతి విద్యార్థులకు రూ.40 వేల విలువ గల పరీక్ష సామగ్రి, పెన్నులు, ప్యాడ్లు, డిక్షనరీలను మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్‌తో కలిసి పంపిణీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ స్వప్న, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మంచి మార్కులు సాధించాలి

మద్దూరు(హుస్నాబాద్): పదోతరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని రేబర్తి ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం చంద్రభాను పిలుపునిచ్చారు. పాఠశాలలో చదవుతున్న విద్యార్థులకు ఇటీవల మరణించిన ప్రియాంక జ్ఞాపకార్థం హెచ్‌ఎం చంద్రభాను పరీక్ష సామగ్రిని అందజేశారు.


విద్యార్థులతో ఏఈ కనకరాజు, ఎంఈఓ ప్రభుదాస్

దేవాదుల నీటితో పంటలను కాపాడొచ్చు

సీపీఎం జిల్లా నేత వెంకట్‌మావో


ఆర్‌ఐకి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని ఎండిన పంటలను సర్వేచేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొంగరి వెంకట్‌మావో డిమాండ్ చేశారు. తపాస్‌పల్లి రిజర్వాయర్‌లోకి గోదావరి నీటిని విడుదలచేసి చెరువులు, కుంటలు నింపాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి ఆర్‌ఐ రాజెందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాసుపల్లి రిజార్వయర్ నీటితో చెరువులు, కుంటలను నింపి ఉంటే పంటలు ఎండిపోయేవి కాదన్నారు. వెంటనే దేవాదుల నీరు అందించి పొలాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అరుణ్‌కుమార్, శ్రీనివాస్, కనకయ్య, రమేశ్, కుమార్, ఇంద్రారెడ్డి, సంపత్, కరీం, భాస్కర్, ప్రభాకర్, మల్లేశం, అశోక్, కనకలక్ష్మి, రవీందర్, సిద్దులు, నర్సింహారెడ్డి, వెంకటేశం, బ్రహ్మయ్య, చంద్రం, రాయుడు, నర్సిరెడ్డి, సహదేవులు, బాల్‌రాజు, సురేందర్, బాలయ్య, చంద్రమౌళి, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే మహిళలకు ఆదర్శం

గజ్వేల్‌రూరల్/చిన్నకోడూరు(సిద్దిపేట)/చేర్యాల(సిద్దిపేట)/బెజ్జంకి(సిద్దిపేట): సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతిని సోమవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. వివిధ పాఠశాలలు, పార్టీల కార్యాలయాల్లో చేపట్టిన కార్యక్రమాలలో నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు సావిత్రిబాయి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గజ్వేల్ మండలం కొల్గూరులో నిర్వహించిన కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి మాట్లాడుతూ మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని చైతన్యవంతులు కావాలన్నారు. నాయకులు చంద్రం, బాలేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు. చేర్యాల సీపీఎం కార్యాలయంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు కొంగరి వెంకట్‌మావో, అరుణ్, రమేశ్, ప్రభాకర్, కనకయ్య, అశోక్, బ్రహ్మయ్య, మల్లేశం, కుమార్, డానియల్, సీతారాములు తదితరులు నివాళులర్పించారు. బెజ్జంకి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు శంకరాచారి, శ్రీవిద్య, విద్యార్థులు పాల్గొన్నారు. చిన్నకోడూరులో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, పాపయ్య, నారాయణ, రఘు తదితరులు పాల్గొన్నారు.


గజ్వేల్‌రూరల్: నివాళులర్పిస్తున్న డీబీఎఫ్ నాయకులు

ముందుచూపు లేకనే సాగునీటి కష్టాలు

ఎండిన పంటలను పరిశీలించిన నేతలు

చేర్యాల(సిద్దిపేట): పట్టణ పరిధిలో ఎండిపోయిన పంటలను బీఆర్ఎస్ పట్టణ నాయకులు సోమవారం పరిశీలించారు. మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ చంటి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడంవల్లనే రాష్ట్రంలో సాగునీటి కష్టాలు మొదలయ్యాయన్నారు. ఎండిన పంటలపై సర్వేచేసి రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అంజయ్య, తిరుపతి, కొండయ్య, ఇన్నారెడ్డి పాల్గొన్నారు.


ఎండిన పంటను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నీటిని విడుదల చేయండి

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని తపాస్‌పల్లి రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేయాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు వేరువేరుగా డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ నాయకులు మండలంలో ఎండిన పంటలను, బీఆర్ఎస్ నేతలు తపాస్‌పల్లి రిజర్వాయర్‌ను పరిశీలించారు. ప్రభుత్వం వెంటనే రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రాజేందర్ రెడ్డి, కృష్ణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పట్టించుకోని ప్రభుత్వం

మిరుదొడ్డి(దుబ్బాక): సాగు నీరందక పంటలు ఎండుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు వజ్జెపల్లి రాజేశ్వర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కొండాపూర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మల్లన్న సాగర్ నుంచి సాగునీటి కాలువలు నిర్మించాలని, త్వరలోనే ఉద్యమాలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో రఘుపతిరెడ్డి, లక్ష్మారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, కిష్టారెడ్డి, రాజిరెడ్డి, నర్సింహారెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.